# సూర్య

18వ వసంతంలోకి

## అన్నమయ్య

శనివారం 8 మార్చి 2025 : పేజీలు 8


# గంగమ్మ తల్లి సేవలో చమర్తి



అమ్మవారిని దర్శించుకున్న తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం,మలకాటి పల్లె గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు హాజరై బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు గారితో కలిసి గంగమ్మ తల్లి అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు శుక్రవారం నాడు దర్శించుకున్నారు .అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు ఆయన స్వీకరించారు. అక్కడే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు స్థానిక హరిత రెస్టారెంట్ నందు టిడిపి నాయకులు కార్యకర్తలు చమర్తికి ఘన మిగతా 2లో


# 14న జనసేన ఆవిర్భావ దినోత్సవం

## - రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ అతికారి క్రిష్ణ



వివరాలు 2లో

# పదవ తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉచితంగా బస్సు ప్రయాణం అవకాశాన్ని ప్రభుత్వం కనిపించింది. ఈ మేరకు ప్రభుత్వం ప్రకటనను విడుదల చేసింది.ఎస్ స్సి పరీక్షలకి హాజరయ్యే విద్యార్థులను కేవలం వారి హాల్ టికెట్ ఆధారంగా ఏ విధమైన బస్సు పాస్ లేకపోయినా కూడా పల్లె వెలుగు/అల్ట్రాపల్లె వెలుగు బస్సులలో ఉచిత ప్రయాణాన్ని అనుమతించాలని,ఈనెల 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు పరీక్షలు ఉన్న రోజులలో ఈ ఉచిత ప్రయాణం అనుమతించ బడుతుందని ప్రభుత్వం తెలియజేస్తుంది. ఇప్పటికే ఈ మేరకు ఏపీఎస్ఆర్టీసీ వారికి ఆదేశాలు జారీ చేశారు.

### నాటు సారాను నిర్మూలించి భవిష్యత్తు తరాలకు

# బంగారుబాట వేద్దాం

## -నాటు సారా తయారు చేసే వారిపై పిడి యాక్ట్

## -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి, మేజర్ న్యూస్:** నాటు సారాను నిర్మూలించి భవిష్యత్తు తరాలకు బాట వేద్దామని నాటు సారా తయారు చేసేవారు మరియు తయారీకి సహకరించిన వారిపై పిడి చట్టాన్ని అమలు చేసి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కె.వి పల్లి మండలం జిల్లేలు మంద గ్రామంలో జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటు సారాయి నిర్మూలన పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన నవోదయము 2.0 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాటు సారాపై ప్రజల్లో మిగతా 2లో



### సమాజంలో మహిళల పాత్ర

# అమోఘం

## - జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు కితాబు

## - మిట్స్ కళాశాలలో అట్టహాసంగా మహిళా దినోత్సవం

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో మహిళా శుక్రవారం దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యా సాగర్ నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా పాల్గొన్న మహిళా అధ్యాపకులకు మరియు విద్యార్థినిలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరికి చదువే ముఖ్యము కాదని, చదువుతోపాటు జీవిత అనుభవాలు మనకు చాలా నేర్పిస్తాయని ఆయన అన్నారు.అక్షరాస్యతకు మరియు విద్యకు చాలా తేడా ఉందని,అక్షరం తెలిసిన ప్రతి ఒక్కరు మేధావి కాదని అన్నారు.ముఖ్యంగా ప్రతి ఒక్కరికి చదవడం కన్నా,దానిని వినడం ఎంతో ముఖ్యమని అన్నారు.మహిళా సాధికారత అంటే గుర్తింపు మరియు హక్కుల గురించి మాత్రమే కాదు,అవకాశాలను సృష్టించడం,భద్రతను నిర్ధారించడం మరియు మహిళలు అభివృద్ధి చెందగల మరియు నాయకత్వం వహించగల వాతావరణాన్ని పెంపొందించడమేనన్నారు.ప్రతి ఒక్క విద్యార్థికి స్కిల్స్ నేర్చుకోవడం చాలా ముఖ్యమని,అవి ఏదో ఒకసమయంలో పనికి వస్తుందన్నారు.ఏదో ఒక ఉద్యోగం వస్తే చాలని లేకుండా,మీరు అనుకొనే దానిని మిగతా 2లో

## ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం చేస్తే చర్యలు తప్పవు



**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండలంలోని ఉప్పరపల్లి గ్రామం శాఖరాజు పల్లి రెవిన్యూ సర్వే నెంబర్ 421/1,424 ప్రభుత్వ స్థలంలో కొంతమంది భూమి చదును చేసి భూకబ్జాయత్నం చేయడంతో శుక్రవారం ఇంచార్జ్ మండల తాసిల్దార్ ఆదేశాలతో ఆ ప్రాంతాన్ని వీఆర్వో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తే చర్యలు తప్పవని సర్వేనెంబర్ 421/1,424, ప్రభుత్వ స్థలంగా గుర్తించామని ఆ ప్రదేశాల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఆ ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతలు కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 14న జనసేన ఆవిర్భావ దినోత్సవం

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుక మార్చి 14వ తేదీన పిఠాపురంలో జరుగుతున్న నేపథ్యంలో నాయకుల్ని, కార్యకర్తల్ని సమన్వయ పరిచేందుకు రాజంపేట పార్లమెం టు నియోజకవర్గాల పరిధిలో కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు.అందులో భాగంగా శుక్రవారం తంబళ్లపల్లె నియోజకవర్గం,ములకలచెరువులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ అతికారి కృష్ణకు తంబళ్లపల్లె నియోజక వర్గ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి శాలువా కప్పి,పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా అతికారి క్రిష్ణ మాట్లాడుతూ మార్చి 14న పిఠాపురంలో జరిగే ఆవిర్భావ సభకు కార్యకర్తలు నాయకులు వీరమహిళలు,అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.పండుగ వాతావరణంలో ఈసారి సభ వుంటుందని అధక్షులు పవన్ కళ్యాణ్ వేదికపై నుండి దిశానిర్దేశం చేస్తారని లక్షల్లో కార్యకర్తలు,నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.అనంతరం చలో పిఠాపురం పోస్టర్స్ విడుదల చేశారు.ఈ సమావేశంలో మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సమాజంలో మహిళల పాత్ర అమోఘం


**(మొదటి పేజీ తరువాయి)** సాధించేందుకు కృషిచేయాలన్నారు.మహిళలు అన్నిరంగాలలోను రాణిస్తున్నారనే విషయాన్నీ గుర్తుచేసుకోవాలని,ప్రతి ఒక్కరు మనకు ఈ సొసైటీ ఏమి ఇచ్చిందని కాకుండా సొసైటీకు మనం ఏమి ఇస్తున్నామనేది ముఖ్యమని ఆయన అన్నారు.మాతల్లి స్కూల్ ఎడ్యుకేషన్ వరకు చదివారు.కానీ నేను సివిల్స్ లో సాధించాలని నాకన్నా మా తల్లి ప్రోత్సాహం ఎంతో ఉందని,ప్రతి విషయంలోను మా అమ్మ ప్రోత్సాహం చాలా ఉందని,ఇప్పుడు ఆ రోల్ నా భార్య తీసుకుందని,వారి ప్రోత్సాహం నాకు చాలా ఉందన్నారు.ప్రతి విషయం లోను మనకు ముందుండి నడిపిస్తున్నారని,మహిళా శక్తికి ఇంతకు మించిన ఉదాహరణ మరొకటి లేదని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరికి సెల్ఫ్ స్టడీ అనేది చాలా ముఖ్యమని ఆయనన్నారు.మనకు ఒక్కొక్కసారి మన వెనుకటి తరగతుల విషయాలు కూడా చదవాల్సి వస్తే మనం మొహమాటం లేకుండా చదవగలిగేలా ఉండాలన్నారు. ఇది సివిల్స్ పరీక్షలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.సెల్ఫ్ కరెక్షన్ ప్రతి ఒక్కరికి చాలా అవసరమని ఆయన అన్నారు.ఒకరి మీద ఆధార పడకుండా మీ కాళ్లమీద నిలబడేవిధంగా ఎదగాలని ఆయన అన్నారు.ఈరోజున మహిళలకు చాలా మందికి స్కిల్ సెట్ ఉన్నా కూడా ధైర్యంగా వారి సొంతపని చేసుకోలేని పరిస్థితి అని అన్నారు.వీటిని అధిగమించేలా ప్రతి ఒక్కరు ఉండాలని ఆయన అన్నారు.మన రాష్ట్రపతి,మన హోం మిస్టర్ వంటి ఎంతో మంది మహిళలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు.మన రాష్ట్ర ప్రభుత్వం భరోసా అనే ప్రోగ్రాంను ప్రారంభిస్తుందని,ప్రతి ఒక్క మహిళకు వారి సమస్యలను అందులో చెప్పుకోవడానికి వీలుగా సులభమైన పద్దతిలో అందజేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె డీఎస్పీ కొండయ్య నాయుడు,ప్రెసిడెంట్ ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ నాదెళ్ల ద్వారకానాథ్,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మరియు కళాశాల మహిళా సాధికారత సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ షణ్ముగ ప్రియా,మోటివేటర్ స్పీకర్ రాంమూర్తి,సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఎస్.ఐలు పాల్గొన్నారు.



## గంగమ్మ తల్లి సేవలో చమర్తి



**(మొదటి పేజీ తరువాయి)** స్వాగతం పలుకుతూ పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి గంగమ్మ తల్లి కరుణ కటాక్షాలు ఉంటాయని, గ్రామాలలో నెలకొన్న అరిష్టాలు, బాధలు తొలగిపోవాలంటే గంగమ్మ తల్లి దయ తప్పనిసరి అని, అందుకే గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు,మండల నాయకులు కుమారి శివారెడ్డి,సిద్దవటం మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, కాంట్రాక్టర్ రమణ, రాచపల్లి సురేష్ రాజు,శ్రీనివాసరాజు,ఒంటిమిట్ట హరినాథ్ రెడ్డి,కుడుములూరు రమణ,మామిళ్ళ శ్రీహరి,చింత గింజల సుబ్రహ్మణ్యం బోడిచర్ల శ్రీనివాసులు,అరవ లక్ష్మీ రెడ్డి, మౌలాలి,డాక్టర్ శివకుమార్, చెరువు సంఘం అధ్యక్షులు పాటూరు గంగిరెడ్డి,వసువులేటి రమణ,నల్లగొండు గంగిరెడ్డి, సీతాపురం రాజా,శంకర్,అద్దాల చెన్నయ్య, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## నాటు సారాను నిర్మూలించి భవిష్యత్తు తరాలకు బంగారుబాట వేద్దాం



**(మొదటి పేజీ తరువాయి)**అవగాహన కల్పించి నాటు సారా నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు మరియు పట్టణాలలో అవగాహన సదస్సులు నిర్వహించి నాటు సారా వల్ల ప్రజలకు కలిగే ఆర్థిక సామాజిక ఇబ్బందులపై ప్రజల్లో అవగాహన పెంచడం జరుగుతుందన్నారు. నాటు సారా వల్ల ఎన్నో కుటుంబాలు నాశనమవుతున్నాయని, భవిష్యత్తు తరాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. నాటు సారాను అరికట్టి ప్రజలందరినీ ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని, నాటు సారా తయారు చేయడం ఆపేసిన వారికి ఆర్థికంగా రుణాలు అందించడం వ్యాపారాలను ప్రారంభించేందుకు సహాయాన్ని అందించడం వంటి చర్యలు తీసుకుంటుందన్నారు. తాను చదువుకునే వయసులో తన గ్రామంలో నాటు సారా వల్ల ఎన్నో ఇబ్బందులు కళ్ళారా చూశానని ప్రస్తుతం అటువంటివేవీ లేకుండా ప్రజలందరూ జీవనోపాధి వైపు నడిచారని మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారని మంచి వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్నారని అదేవిధంగా అన్నమయ్య జిల్లాలోని ప్రజలందరూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. నాటు సారా అమ్మే వారికి మరియు కొనేవారికి భవిష్యత్తులో సంక్షేమ పథకాలు లభించే పరిస్థితి ఉండదని దీనిని దృష్టిలో పెట్టుకొని నాటు సారా తయారు చేయడం రవాణా చేయడం కొనుగోలు చేయడం ఆపేయాలని సూచించారు. ఎక్కువ మొత్తంలో బెల్లం అమ్మి నాటు సారా తయారీకి సహకరిస్తే వారి మీద పిడి చట్టాన్ని అమలు చేస్తామని, నాటు సారా తయారు చేసేందుకు ఏ విధమైన సహాయ సహకారాలు అందించిన వారి మీద కూడా పీడీ చట్టాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. నాటు సారా తయారీ, రవాణా, మరియు అమ్మకాలపై ఫిర్యాదులను... రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్-14405 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో చివరిగా నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రతి పౌరుడు నాటుసారా నిర్మూలనకు కట్టుబడి ఉంటానని తన వంతు బాధ్యతగా నాటు సారా నిర్మూలించేందుకు కృషి చేస్తానని తెలిపే ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం గ్రామంలో ఉన్న వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వాటిని త్వరగా పరిష్కరిస్తామని ప్రజలకు తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మాట్లాడుతూ... 2018 లో నవోదయం 1.0 కార్యక్రమాన్ని ఒంగోలులో ప్రారంభించడం జరిగిందని అనంతరం మళ్లీ నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. నాటు సారా తయారీలో చాలా విషపదార్థాలు ఉంటాయని దానిని తాగితే చిన్న వయసులోనే పనిచేసే సామర్థ్యాన్ని కోల్పోవడం, కిడ్నీ, లివర్ చెడిపోవడం, 40 సంవత్సరాల లోనే చనిపోవడం వంటి ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారన్నారు. వరంగల్ లో నాటు సారా వల్ల ఎదుర్కొన్న సమస్యలపై ఒక అంతర్జాతీయ సంస్థ ఇచ్చిన "లిక్కర్ విడోస్" అనే నివేదిక ప్రకారం ఎంతోమంది ఆడవాళ్లు 30 సంవత్సరాల లోనే తమ భర్తలను కోల్పోతున్నారన్నారు. నాటు సారా తయారు చేసే వారి మీద కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకు మునుపు "నాటు సారాను నిర్మూలిద్దాం -భవిష్యత్తుకు బాటలు వేద్దాం" అనే ఒక వీధి నాటకాన్ని ప్రజలందరికీ ప్రదర్శించగా హర్షధ్వానాలతో ప్రజలందరూ అభినందించారు. ఎంపీపీ ఈశ్వరమ్మ, సర్పంచ్ కృష్ణవేణిలు మాట్లాడుతూ నాటు సారా వల్ల ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని నాటు సారా కు దూరంగా ఉండాలని ప్రజలందరికీ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా ఎక్సైజ్ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గం మాధవరం పోడు గ్రామస్తుడు నాగేంద్ర రాజు సుబ్బరాజు ఈరోజు ఉదయం ఏడు గంటలకు కోడూరు టు తిరుపతి ప్రధాన రహదారి లో ఆక్సిడెంట్ జరిగింది ,తనకి కాలుఇరిగి తలకిగాయం కావడంతో హుటాహుటిన కోడూరులోని గవర్నమెంట్ హాస్పిటల్ చేర్పించడం జరిగింది, అతనికి ఆరోగ్యం పరిస్థితి సీరియస్ ఉండడం వలన అతని అంబులెన్స్లో అమరహాస్పిటల్ చేర్పించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ సంగరాజు రవి కుమార్ రాజు, మాజీ సర్పంచ్ కంచి రాజు రామరాజు మరియు శేఖర్ రాజు, మణి రాజు, చెంగల్ రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# టిడిపి బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు ఆర్.జె.వెంకటేష్

- టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ కితాబు - నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఘనంగా ఆర్.జె.జన్మదిన వేడుకలు





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న చేస్తున్న నాయకుడు ఆర్.జె.వెంకటేష్ అని ది మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ పేర్కొన్నారు.శుక్రవారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఆర్.జె.వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాదెళ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీనే తన ఊపిరిగా పనిచేస్తూ,పార్టీ కార్యక్రమాలను దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్న నాయకుడు ఆర్.జె అని కొనియాడారు.పార్టీలో ఏ పదవి అప్పగించినా సమర్ధవంతంగా పనిచేస్తారన్నారు.పార్టీకి ఆయన చేస్తున్న సేవలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే షాజహాన్ బాషా వద్ద ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాం న్నారు.మదనపల్లి నియోజకవర్గం టిడిపిలో ఆర్.జె.ప్రత్యేక ముద్ర వేశారని కొనియాడారు.ఆ భగవంతుడు ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ తనపై అభిమానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.అధిష్టానం ఆదేశాల మేరకు అందరూ నడుచు కొని,విభేదాలను పక్కనపెట్టి పార్టీని పటిష్టంగా తయారు చేసి, నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్,సైనిక సంఘం మాజీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,రాటకొండ మధుబాబు, గంగారపు గౌతమ్ రెడ్డి,నవీన్ చౌదరి,నిమ్మనపల్లి మండల పార్టీ అధ్యక్షులు రమణ, సర్పంచ్ సుబ్రహ్మణ్యం (మధు),పూల మురళి, గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున,గండికోట గణేష్,ఒంటికొండ వెంకటేష్, నరసింహారెడ్డి, శివకృష్ణ, వీరభద్ర,శంకర, రాజా,రవి, విజయమ్మ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వీరభద్రస్వామి పార్వేటి ఉత్సవంపై దాడి హేయమైన చర్య

- హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదు - విశ్వహిందూ పరిషత్ ప్రతినిధుల ఆగ్రహం




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఈనెల 4 వ తేదీ అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా భక్తిశ్రద్ధలతో జరిగే వీరభద్ర స్వామి పార్వేటి ఉత్సవం నిర్ణయించిన రహదారి మీదుగా జరుగుతున్న సందర్భంలో అన్యమతస్తులు పథకం ప్రకారం ఏకపక్షంగా ఉత్సవంపై దాడికి తెగబడటం వల్ల ప్రశాంతంగా,భక్తి శ్రద్ధలతో జరిగే ఉత్సవం తీవ్రమైన గందరగోళానికి దారితీసింది.ఈ పరిస్థితి హిందువులకు అవమానంగాను మరియు మనోభావాలపై దాడిగా భావిస్తున్నామని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు ఆరోపించారు.శుక్రవారం పట్టణంలోని ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీ.హెచ్.పి జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్,జిల్లా కార్యదర్శి సోంపల్లి సురేష్ బాబు,జిల్లా సహ కార్యదర్శులు కే.వెంకటరమణారెడ్డి,ఇ.నాగ ప్రసాద్ నాయుడు,జిల్లా కోశాధికారి,పోలూరు సుధాకర్ గాంధీ,రెడ్డప్ప, హేమనాథ్ (భజరంగ్ దళ్),గుణ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటిలో వీరభద్రస్వామి పార్వేటి ఉత్సవంపై దాడిని ఖండిస్తున్నా మన్నారు.అంతేకాదు దేవుని ఊరేగింపులో పాల్గొన్న మహిళలు,చిన్నపిల్లలపై కూడా దాడిజరగడం హేయమైన చర్య అన్నారు.హిందూ బంధువులు మాత్రమే పాల్గొన్న ఈ ఉత్సవంపై అన్యమతస్తులు వల్ల జరిగిన దాడికి హిందూ సంస్థల కార్యకర్తలను బాధ్యులని చేస్తూ బురదజల్లి హిందూసమాజంపై జరిగిన దాడిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఈ సున్నితమైన అంశంలో దాడి చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.గత కొద్దిరోజుల క్రితమే రాయచోటిలో అయ్యప్ప స్వామి యాత్రపై కూడా అన్యమతస్తులు దాడిచేసి ఇబ్బందులు సృష్టించారని,ఇదంతా అన్యమతస్తులు ప్రణాళికబద్ధంగా హిందూ సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసి తమ ఆధిపత్యాన్ని చెలాయించడం కోసం ఇలా పదేపదే హిందూ సమాజంపై దాడులు చేస్తుంటే పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించకపోవడం బాధాకరమన్నారు.దాడులు చేసిన అన్యమ తస్తులను కాక ఉత్సవం జరుపు కుంటున్న హిందూభక్తులను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు.ఊరేగింపు సమయంలో వారి ప్రార్ధనా సమయం కాకపోయినా మంగళ వాయిద్యాలను ఆపాలన్న నెపాన్ని చూపి దాడులు చేశారన్నారు.హిందూ ఉత్సవాల్లో వాయిద్యం లేకుండా ఉత్సవం ముందుకు సాగదని అందరికీ తెలిసిన విషయమేనన్నారు. ఇకమీదట అన్ని హిందూ కార్యక్రమాలపై ఎటువంటి దాడులు జరగకుండా శాంతిభద్రతలు కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.అదేవిధంగా కేసులు పెట్టి జైలులో పెట్టిన భక్తులపై పెట్టిన కేసులను ఉపసంహరించి,వారిని విడుదల చేయాలి.ఉత్సవంపై యోజనాబద్ధంగా రాళ్ళువేసేందుకు,దాడిచేయుటకు ప్రణాళికలు రచించిన వారినీ,పోలిసులపై దాడిచేసి గాయపరచినవారిని కఠినంగా శిక్షించాలి.గొడవలకు కారణమైనవారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు.దేవతలఉరేగింపులపైఎటువంటిఆంక్షలు లేకుండా, గౌరవప్రదంగా పండుగలు,ఉత్సవాలు జరుపుకునేవిధంగా ప్రశాంత వాతావరణాన్ని కలిగించాలని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**కలకడ మేజర్ న్యూస్ :** కలకడ మండలం లో తహసిల్దార్ ఫణి కుమార్ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ గత సమా వేశంలో తోటిపల్లి ఎస్సీ కాలనీ నందు కరెంట్ లైన్ క్రిందకు ఉండడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని కమిటీ సభ్యులు తెలియజేసిన ఇంతవరకు ట్రాన్స్కో అధికారులు పరిష్కరించకుండా కాలయాపన చేయడం చాలా బాధాకర విషయం అని ట్రాన్స్కో అధికారులు తీరుపై మండిపడ్డారు. దండు బీడు ఇందిరమ్మ కాలనీలో అంగన్వాడి కేంద్రానికి, ప్రైమరీ స్కూల్‌కు ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తి ఆక్రమించుకొని కబ్జా చేశారని కావున ఆ స్థలాన్ని కబ్జాదారుడు నుంచి స్వాధీనం చేసుకోవాలని అదేవిధంగా మండలంలోని ఎస్సీ, ఎస్టీ గ్రామాలకు స్మశానవాటికలకు స్థలం కేటాయించి సర్వే స్కెచ్ వేసి ఈసారి జరిగే ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమా వేశంలోపు రెవెన్యూ రికార్డులో పొందుపరచాలని సంబంధిత అధికారులకు కోరారు. కలకడ మండల కేంద్రంలో పశు వైద్యశాలకు వెళ్లే దారిని ఒక ప్రైవేట్ వ్యక్తి ఆక్రమించారని కావున సర్వే చేసి హాస్పిటల్ కి వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం ఎస్సీ సంఘాల నాయకులు పాలకుంట నరసింహులు, రెడ్డి కిరణ్ లుమాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కాటన్ టబ్బులు ఏర్పాటుచేసి ఎస్సీ ఎస్టీ రైతులకు గడ్డి పెంచుకున్నందుకు డబ్బులు మంజూరు చేయాలని, పాపి రెడ్డిగారి పల్లి ప్రభుత్వ హాస్పిటల్ పక్కన ఎస్సీ కాలనీకి వెళ్ళుటకు దారి సరిగ్గా లేనందున సీసీ రోడ్డు వేయాలని, కలకడ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని, సంబంధిత అధికారులను కోరారు. అనంతరం తహసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో అబ్దుల్ రహీం లో మాట్లాడుతూ కమిటీ సభ్యులు తెలిపిన సమస్యలను ఈసారి సమావేశంలోగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలుపుతూ ప్రతినెల క్రమం తప్పకుండా పౌరుహక్కుల దినోత్సవం జరిపి ఎస్సీ ,ఎస్టీ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించివారిఅభివృద్ధికితోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగముని, పి ఆర్ ఏఈ సాగర్, ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ నాయక్ ఎస్సీ సంఘాల నాయకులుజీవి. రమణ, రజిని ,దామోదరం, ముదివేటిశ్రీనివాసులు,వంగిమల్ల మల్లికార్జున నటరాజ్ ,లోకేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి పరిపాలన కేంద్రంగా అన్నమయ్య జిల్లా కొనసాగుతుంది

- అన్నమయ్య జిల్లాపై ఎటువంటి వదంతులు నమ్మవద్దు
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్ :** రాయచోటి పరిపాలన కేంద్రంగా అన్నమయ్య జిల్లా కొనసాగుతుందని, ఇందులో ఎటువంటి మార్పు ఉండదని అన్నమయ్య జిల్లాపై ఎటువంటి వదంతులు నమ్మవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమం డలిలో ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదన ఏమైనా ఉందా, ఉంటే ఎటువంటి ప్రతిపాదనలు ఉన్నాయి, ప్రక్రియను ఎప్పటిలోగా పూర్తి చేయనున్నారు వంటి ప్రశ్నలకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిస్తూ.... జిల్లాల పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనలు ఏమీ లేవని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రిమండపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పరిపాలనా కేంద్రంగా అన్నమయ్య జిల్లా కొనసాగుతుందని, ఇందులో ఎటువంటి మార్పు ఉండదని ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసిందన్నారు. అన్నమయ్య జిల్లా మరియు జిల్లా కేంద్రాలలో భవిష్యత్తులో ఎటువంటి మార్పు ఉండదని, ఈ విషయంపై ఎటువంటి వదంతులు నమ్మవద్దని ప్రజలకు మంత్రి సూచించారు.

# గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి హెూత్రిశ్రీ లక్ష్యం

**పీలేరు మేజర్ న్యూస్ :** బ్యాడ్మింటన్ క్రీడలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్న పీలేరు పట్టణానికి చెందిన టి.హెూత్రిశ్రీ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తన తండ్రి, మాజీ సైనికుడైన టి.ప్రభాకర్ రెడ్డి జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారుడిగా తన జీవితాన్ని క్రీడకు అంకితం చేయగా, అదే స్ఫూర్తితో తన కుమార్తె హెూత్రిశ్రీను బ్యాడ్మింటన్‌లో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలని కృషి చేశారు.ఆరవ ఏట నుంచే బ్యాడ్మింటన్‌లో అడుగుపెట్టిన హెూత్రిశ్రీ 2017లో గోపిచంద్ అకాడమీలో జరిగిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ పోటీల్లో పతకం గెలుచుకుంది. రాజమండ్రిలో అండర్-15 విభాగంలో రాష్ట్ర ఛాంపియన్‌గా నిలవడంతో పాటు, అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించి ప్రతిభను ప్రదర్శించింది.2018లో నెల్లూరులో అండర్-14 విభాగంలో మినీ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌గా నిలిచిన హెూత్రిశ్రీ, ఢిల్లీ, బెంగళూరు, మణిపూర్, ప్రొద్దుటూరు, తిరుపతిలో జరిగిన అండర్-17 పోటీల్లో విజయం సాధించింది. 2019లో ప్రొద్దుటూరు, బెంగళూరులో సౌత్ జోన్ పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రాలను అందుకుంది. బ్యాడ్మింటన్‌లో చూపిన ప్రతిభకు 2019లో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అబ్దుల్ కలాం పురస్కారాన్ని స్వీకరించింది.2021లో బెంగళూరులో జరి




గిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేతగా నిలిచిన హెూత్రిశ్రీ, 2024 సెప్టెంబరులో కడప జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో మెరుగైన ప్రదర్శన కనబర్చి చెన్నైలో జరిగే సౌత్ జోన్ పోటీలకు ఎంపికైంది.ప్రస్తుతం కే.ఎం.ఎం ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్‌రెండవసంవత్సరంచదువుతున్నహెూత్రిశ్రీ, బ్యాడ్మింటన్‌లోఅంతర్జాతీయస్థాయికిఎదగాలని కలలు కనుతోంది. "నాకు మా నాన్న ఆదర్శం, స్ఫూర్తి. మా తల్లిదండ్రుల ఆశయం మేరకు దేశానికే గర్వకారణంగా నిలవాలని నా లక్ష్యం.అందుకుప్రభుత్వం, రాజకీయ నాయకులు మరింత ప్రోత్సాహంఅందించాలి," అని హెూత్రిశ్రీ కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
8 మార్చి 2025


# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు




**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సిడిపిఓ పద్మావతమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్లకు వర్కర్లకు మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, స్కిప్పింగ్ ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది విజేతలు అయినటువంటి వారికి సిడిపిఓ పద్మావతమ్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పద్మావతమ్మ మాట్లాడుతూ మహిళలు చదువుతోపాటు, అన్ని రంగాల్లో రాణించాలని, సూచించారు, చాలామంది మహిళలు మగవారితో పాటు అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తున్నారని, అలాగే మన అంగన్వాడి సెంటర్లలో కూడా పిల్లలతో పాటు మనం కూడా ఆటల్లో పాల్గొనడం వలన శరీర దృఢత్వంతో పాటు మానసిక ఆనందం కూడా ఉంటుందని ఆమె తెలియజేశారు అందరూ ఆటలాడడం అలవర్చుకోవాలని సూచించారు మన దేశ ప్రధాని భేటీ పడవో భేటీ బాచోవో చాలా మంచి కార్యక్రమం పెట్టడం వలన మహిళలకు ఇంకా అన్నిరంగాల్లో ముందుకు వెళ్ళడానికి దోహద పడుతుందని తెలియజేశారు మీ అందరి సహకారంతో ఇప్పటికే బాల్య వివాహాలు చాలా వరకు మన ప్రాజెక్టులో నివారించామని అలాగే బాల్యవివాహాలు మీ దృష్టికి వచ్చినట్లయితే కచ్చితంగా హెల్ప్ లైన్ నెంబర్‌కుఫోన్‌చేసితెలియజేయాలన్నారుమహిళాదినోత్సవ వారోత్స వాల సందర్భంగా కేక్ కట్ చేసి సిడిపిఓ పద్మావతమ్మ ను సూపర్వైజర్లు ఐసిడిఎస్ ఆఫీస్ స్టాఫ్ కు సీనియర్ అసిస్టెంట్ గణేష్ మెమెంటో తో పాటు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతమ్మ తో పాటు సూపర్వైజర్లు దాద్ బి, తులసమ్మ, అరుణమ్మ, లక్ష్మీ, లతా,సుజాత,సోని, హుస్సేనమ్మ పద్మజరాణి, అంగన్వాడి కార్యకర్తలు జూనియర్ అసిస్టెంట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

### ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ ఎస్డివిఎస్ జగదీష్



**రాయచోటి ప్రతినిధి,మేజర్‌న్యూస్:** అన్ని రంగాలలో మహిళా సాధికారతను సాధించే దిశగా మహిళల స్వతంత్ర నిర్ణయాలను ప్రోత్సహించాలని ఎస్‌బి ఐ చీఫ్ మేనేజర్ ఎస్డివిఎస్ జగదీష్ అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరిం చుకొని శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాయచోటి ప్రధాన బ్రాంచ్ నందు సాయి ప్రశాంత్ హాస్పిటల్ మరియు డాక్టర్ అగర్వాల్ కంటిఆసుపత్రి వారు సంయుక్తంగా ఖాతాదారులు ఇతరులు దాదాపు 200 మందికి ఉచితంగా జనరల్ హెల్త్ చెకప్ మరియు కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ వీరాంజనేయులు ఈ వైద్య పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ జగదీష్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు బహుముఖ పాత్రలు పోషిస్తూ అన్ని రంగాలలో తమ సత్తా చాటుతున్నారని చెప్పారు. ఉచిత వైద్య శిబిరం నిర్వ హించినందుకు చీఫ్ మేనేజర్ మరియు బ్యాంకు సిబ్బందికి ఖాతాదారులు తమ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు, ఏఎల్డిఎం వన్నూరు భాష, బ్యాంకు మరియు ఆసుపత్రి సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

### కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి,మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి, మార్కెట్ యార్డ్ నందు కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్ వారి అధ్వర్యంలో ఏపి మార్కెఫెడ్ జిల్లాలో కంది పండించి ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతుల నుండి ప్రభుత్వం మద్దతు ధరపై ఒక క్వింటాల్ 7,550 రూపాయలకు కందులు కొనుగోలు చేయటకు అనుమతించిందన్నారు. కావున జిల్లాలో కంది పండించిన రైతులందరూ శుక్రవారం నుండి రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, నిమ్మనపల్లె మరియు ములకలచెరువు కేంద్రాలలో కందుల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు.రైతులు రైతు సేవ కేంద్రంలో తమ పేర్లను నమోదు చేయించుకొని కందుల కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు కందులు విక్రయించుకోవచ్చునన్నారు.



ఈక్రాప్ నమోదు చేసుకున్నరైతుల నుండి మాత్రమే కందులు కొనుగోలు చేయడం జరుగుతుంద న్నారు. రైతులు కందులలో తేమశాతం 12 శాతం లోపల ఉండేలా చూడాలన్నారు. పంట నాణ్యత ప్రమాణాలకు అను గుణంగా ఉండేలా చూసుకోవాల న్నారు. ఈ అవకాశాన్ని కంది పంట వేసిన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# బి.టి కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం







**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బెసెంట్ థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకు న్నారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ మధుమతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతీయ సమాజంలో స్త్రీకి పూర్వం నుండి మంచి గౌరవం ఉందని,అది ప్రస్తుతం తరంలోనూ,భవిష్యత్ తరాల్లోనూ కొనసాగాలని పిలుపునిచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శైలజ ముందుండి జరిపించారు. అనంతరం శైలజ మాట్లాడుతూ నేటి కాలంలో మహిళలకు ఉన్న స్వేచ్ఛని సద్వినియోగం చేసుకొని జీవితంలో పైకిఎదగాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని రంగోళి,మెహందీ,హెయిర్ స్టైల్ పోటీలలోగెలుపొందినవిద్యార్థినులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మలిగి రాఘవ రెడ్డి,బోధన,బోధనేతర సిబ్బంది పెద్దఎత్తున విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మనుకి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పరామర్శ

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మదనపల్లి మోడ్రన్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న పుంగనూరు మాజీ మున్సిపల్ చైర్మన్ షరీఫ్ ని మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మదనపల్లి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మదుతో కలిసి శుక్రవారం పరామర్శించారు. ఇందులో భాగంగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను ఆరా తీసి, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. షరీఫ్ పార్టీకి విశేషమైన సేవలు అందించారని గుర్తించారు. అనంతరం స్థానిక నాయకులతో ప్రస్తుతం రాజకీయ పరిస్థితులపై కాసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి,జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, వైఎస ఆర్సిపిసీనియర్‌నాయకులు బాబ్ జాన్ మాజీ హజ్ కమిటీ డైరెక్టర్ ఖాదర్ పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో లేని తహశీల్దార్ కార్యాలయ సేవలు

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల తహశీల్దార్ కార్యాలయం కు నిత్యం ప్రజలు తమ సమస్యల నిమిత్తం వస్తుంటారు అక్కడికి వచ్చేది పేద ప్రజలు చిట్వేలు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పనితీరుపై సర్వాత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి కార్యాలయం అధికారి తాసిల్దార్ పనితీరు బాగానే ఉన్నప్పటికీ అక్కడ పనిచేసే సిబ్బంది నిర్లక్ష్య వైఖరి ప్రజల పాలిట శాపంగా పరిమళిస్తుంది పైసలు ఉంటే ఆ కార్యాలయంలో గంటల్లో పని చేసుకుని రావచ్చు పైసలు లేనివారి పరిస్థితి కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగెల తిరిగినా కూడా అక్కడ పని కాదు అనేక సాంకేతిక కారణాలు షాక్కు చూపిస్తూ ఉంటారు సమస్య వచ్చిన వెంటనే తక్షణమే సమస్యను పరిష్కరించాలని క్రింది అధికారులకు తహశీల్దారు ఆదేశాలు జారీ చేస్తాడు అయినప్పటికీ కూడా ప్రజలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా అక్కడ అధికారుల పనితీరు ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారుముఖ్యంగా కంప్యూటర్ సెక్షన్ లో నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా ఉంది తహశీల్దార్ కార్యాలయంలో కేవలం పాసుబుక్కు ఆధార్ లింక్ చేయాలన్న సచివాలయంలో అప్లై చేసుకున్నప్పటికీ కూడా కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం శూన్యం కనీసం సమాధానం కూడా సరిగా చెప్పకుండా రేపు ఎల్లుండి అవుతుంది అని అంటారే కానీ వచ్చిన సమస్యను పరిష్కరించడానికి వారికి చొరవ చూపకపోవడం దారుణం అనేక మార్గాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కృషి చేస్తూ ఉంటే ఉంటే ఇక్కడ తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది మాత్రం ప్రజలకు నరకం చూపిస్తున్నారు అధికారి బాగానే ఉన్నప్పటికీ సిబ్బంది పనితీరు పైనే ఎక్కువగా విమర్శలు వస్తున్నాయి మీకు ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలంటే అక్కడ వారం రోజులు టైం ఉంది ఆ లోపల ఏప్పుడైనా చేయవచ్చు అని సమాధానం చెబుతారు కానీ పైసలు ఇస్తే గంటలోనే ఇక్కడ పని అవుతుంది సర్టిఫికెట్ ఫైలు పైన తాసిల్దార్ సంతకం లేకపోయినా అక్కడ పని అవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు లేకపోతే




ఆలస్యం అవుతుంది తహశీల్దార్ ప్రత్యేక చొరవ చూపించి కార్యాలయ సిబ్బందిని సరైన మార్గంలో ప్రజలకు ఇబ్బంది కలిగించిన విధంగా ఆదేశాలు జారీ చేయకపోతే ప్రజలు తీవ్రస్థాయిలో ఇబ్బందులు పడతారు తక్షణమే సమస్య పరిష్కారం కోసం మండల మెజిస్ట్రేట్ తహశీల్దార్ కృషి చేయాలని ప్రజలు విన్నవించుకుంటున్నారు

# అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**రాజంపేట,మేజర్ న్యూస్:** మహిళా సాధికారత, వారి పాత్రను ప్రోత్సహించేందుకు అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మహిళల సాధికారత గురించి వివిధ రంగాలకు చెందిన గౌరవనీయ అతిథులు ప్రసంగించారు.డా. పి. పద్మా , రిజిస్ట్రార్, వైవీ యూనివర్శిటీ, కడప, మాట్లాడుతూ, విద్య ద్వారా మహిళలు తమ జీవితాన్ని మెరుగుపర్చుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఆమె తన ప్రసంగంలో విద్య అనేది ప్రతి మహిళకు సత్తా, గౌరవం, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అందించే శక్తివంతమైన ఆయుధమని తెలియజేశారు. మహిళా విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు, సహకార సంఘాలు, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించగలరని సూచించారు. సి. భావ్య , మహిళలు కుటుంబ జీవితానికి మూలస్థంభాలు కాబట్టి, వారు సామాజిక అభివృద్ధికి గొప్ప సహకారం అందించగలరని చెప్పారు. ఆమె తన ప్రసంగంలో మహిళలు శక్తివంతమైన నాయకత్వ లక్షణాలను కనబరచగలరని, కుటుంబ, ఉద్యోగ జీవితం మధ్య సమతుల్యతను సాధించగలరని వివరించారు. స్త్రీలు వ్యాపారం, స్టార్టప్‌లు మొదలుకొని పాలిటిక్స్ వరకూ అన్ని రంగాల్లో తమ ప్రతిభను నిరూపించుకోవాల్సిన అవసరముందని ఆమె పేర్కొన్నారు. ఆర్థిక స్వతంత్రత సాధించేందుకు మైక్రోఫైనాన్స్, స్టార్టప్ ప్రోత్సాహక పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు.మిస్. పి. మౌనిక , మహిళలు తమ గమ్యాలను నిర్దేశించుకోవడానికి ధైర్యంగా ముందుకు రావాలని, ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల కలిగి ఉండాలని అన్నారు. ఆమె విద్యార్థినులకు ప్రత్యేకంగా ఉపదేశిస్తూ, తమ విద్యను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని, అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని సూచించారు. యువతిలో ఆత్మవిశ్వాసం పెంచుకోవడం ద్వారా వారు విజయపథంలో దూసుకెళ్లగలరని,





సాంకేతిక రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగాలని, అనేక కొత్త అవకాశాలను అన్వేషించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి డా. సి. గంగిరెడ్డి (కులపతి, అన్నమాచార్య విశ్వవిద్యాలయం), డా. ఈ. సాయిబాబా రెడ్డి (ఉపకులపతి, అన్నమాచార్య విశ్వవిద్యాలయం), సి. అక్షయ్ రెడ్డి (ప్రో చాన్సలర్, అన్నమాచార్య విశ్వవిద్యాలయం), సి. యల్లా రెడ్డి (వైస్ చైర్మన్, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, రాజంపేట) మరియు ఇతర గౌరవనీయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అలాగే, డా. ఎస్.ఎం.వి. నారాయణ (ప్రిన్సిపాల్, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, రాజంపేట), డా. ఎన్. మల్లికార్జున రావు (రిజిస్ట్రార్, అన్నమాచార్య విశ్వవిద్యాలయం), డా. ఎం. సుబ్బారావు (డీన్, స్టూడెంట్ అఫైర్స్, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, రాజంపేట), డా. ఎన్.ఆర్. గౌతమి (మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త) ఈ కార్యక్రమంలో పాల్గొని, మహిళా సాధికారతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వారు మహిళలకు విద్య పరిశోధన రంగాల్లో మరింత మద్దతు అందించాల్సిన అవసరాన్ని తెలియజేసి, యువతికి మంచి మార్గదర్శకత్వం అందించేం దుకు తమ సపోర్ట్ అందిస్తామని చెప్పారు. కార్యక్రమం చివర్లో మహిళా సాధికారతలో విశేషమైన కృషి చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడంతో పాటు, విద్యార్థినులకు మార్గదర్శకత్వం అందించేందుకు ప్రత్యేకంగా కొన్ని చర్చలు కూడా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమం అన్నమాచార్య విశ్వవిద్యాలయం క్వాడ్రాంగిల్ ప్రాంగణంలో నిర్వహించ బడింది. మహిళా సాధికారతను ప్రోత్సహించేందుకు, విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం, స్వయం ఉపాధిని పెంపొందించుకోవడం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికీ స్పష్టంగా అవగాహన కలిగింది.



## విశ్వం కళాశాలలో ఘనంగా ఎంబీఏ అసోసియేషన్ ప్రారంభం

– ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు ఎంబీఏ విద్యార్థులకు ఉపయోగపడేటట్లు వీ లీడ్స్ అసోసి యేషనుని ప్రారంభించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.కృష్ణవేణి ముఖ్య అతిథులుగా పాల్గొని అసోసియేషనుని ప్రారంభించారు.ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రస్తుతం చాలా మంది విద్యార్థులు ఎంబీఏ అనేది పేరు పక్కన ఉంటే చాలని చదువుతున్నారు కానీ,ఎంబీఏ వలన ఎన్నో మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని విద్యార్థులు తమలో దాగి ఉన్న సామర్థ్యాన్ని బయటకు తీసి ఎదగాలని తెలిపారు.అనంతరం ఎంబీఏ హెచ్ఓడి డాక్టర్ జి.ఎల్.మీనా మాట్లాడుతూ విలీడ్స్ అసోసియేషన్ నందు చాలా కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని వారి ద్వారా వివిధ హెచ్ఆర్, మార్కెటింగ్,ఫైనాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులను అధ్యాపకులను అసోసియేషన్ ప్రారంభించినందుకు అభినందించి, ఎంబీఏపూర్తిచేసినవిద్యార్థులకుజాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా ఉద్యోగాల వస్తాయని తెలిపారు. ప్రభుత్వ మహిళాడిగ్రీకళాశాలప్రిన్సిపాల్‌డాక్టర్‌ఆర్.కృష్ణవేణి,కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టర్‌డి.రమణారెడ్డి,అధ్యాపకులుఎంబీఏవిద్యార్థులు పాల్గొన్నారు.

## డయాలసిస్ సెంటర్ ను మా రైల్వే కోడూరుకు మంజూరు చేయండి మహాప్రభో

అసెంబ్లీలో మొదటిసారిగా గళం విప్పిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు సరిగా లేవని అదే విధంగా సిబ్బంది ముఖ్యంగా ఈ ప్రాంతం నందు షుగర్ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ ఎంతో అవసరం ఉందని వెంటనే దీనిపై సంబంధిత మంత్రి ద్వారా డయాలసిస్ కేంద్రాన్ని రైల్వే కోడూరుకు ఏర్పాటు చేయవలసిందిగా శుక్రవారం రైల్వే కోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్ ప్రస్తావించారు. ముఖ్యంగా మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అయిన నేపథ్యంలో అసెంబ్లీ నందు అరవ శ్రీధర్ ప్రజలకు అవసరమైన ముఖ్య విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం చాలా సంతోషకరమైన విషయం అని కూడా రైల్వే కోడూరుకు చెందిన ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధిగా ఉన్న సందర్భంలో ఇటువంటి ప్రజలకు అవసరమైన విషయాన్ని ఏనాడు అసెంబ్లీలో చర్చించలేదని బహిరంగంగా కొంత మంది విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ రైల్వే కోడూరు నియోజకవర్గంలో 50 పడకల ఆసుపత్రి లో సరైన వసతుల లేకపోవడం దానిపై అసెంబ్లీలో ఆరవ శ్రీధర్ చర్చించడం ఒకింత శుభ పరిణామమని ఇందుకు తన రాజకీయ గురువు టిడిపి ఇంచార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆదేశాల మేరకు అరవ శ్రీధర్ ద్వారా చర్చించి ఉంటారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## జనసేన లాజిస్టిక్ కమిటీలో శ్రీనివాసరాజుకు స్థానం కల్పించడం అభినందనీయం




**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరగబోయే జనసేన ఆవిర్భావ సభకు సంబంధించిన అంతర్గత సమీక్షలో రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇన్చార్జి యల్లటూరు శ్రీనివాస్ రాజు కి ముఖ్యమైన లాజిస్టిక్ కమిటీలో స్థానం కల్పించడం అభినందనీయమని ఆయన కార్యకర్తలు జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జనసేన ఆవిర్భావ సభ నిర్వహణకు పార్టీ నిర్వహించిన అంతర్గత సమీక్షలో శ్రీనివాస రాజుకి లాజిస్టిక్ కమిటీలో సముచితస్థానం కల్పించడం వల్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ నాయకులకు ఏ స్థాయిలో స్థానం కల్పిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా రాజంపేట జనసేన పార్టీ జనసైనికులు, జనసేన నాయకులు , వీర మహిళల తరఫున ఎల్లటూరు శ్రీనివాసరాజు మీడియా కోఆర్డినేటర్ చింతల శివ పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తూ జనసేన ఆవిర్భావ సభను అందరూ విజయవంతం చేయాలని కోరారు.

## టిడిపి నాయకుని పరామర్శించిన చమర్తి జగన్ మోహన్ రాజు

**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం,సిద్ధవటం మండలం, ఉప్పరపల్లి నందు గుండెకు సంబంధించి శస్త్ర చికిత్స చేసుకొని స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటున్న టిడిపి కార్యకర్త ఎమ్. ఎల్ యానాదయ్య ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకుని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. అలాగేతెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందనిభవిష్యత్తులోపూర్తిఆరోగ్య వంతులైపార్టీఅభివృద్ధికితోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఆయన వెంట పలువురుటిడిపిముఖ్యనాయకులు పాల్గొన్నారు.



# ఈనెల 23న జరిగే మాలల సింహ గర్జన విజయవంతం చేయండి




**పీలేరు మేజర్ న్యూస్ :** ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ క్రిమిలేయర్ పై సుప్రీం కోర్ట్ ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక తీర్పును రద్దు చేయాలని శుక్రవారం పీలేరు పట్టణంలోని ఫిరోజ్ కల్యాణ మండపంలో మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ నెల 23హలో మాల చలో తిరుపతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తు నిర్వహిస్తున్నట్లు జె.ఎ.సి. అధ్యక్షులు దళిత రత్న "డాక్టర్"యమలా సుదర్శనం తెలిపారు మాలల ఉనికిని అనేక కుట్రలతో తగ్గించే పరిస్థితులు రాష్ట్రంలో కొనసాగుతున్నట్లు తెలిపారు మాలల భవిష్యత్ ప్రమాదకరంగా మారుతున్నట్లు చెప్పారు మాలలపై అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు కత్తికట్టాయని ఒక కులానికి కొమ్ముకాస్తున్నాయి ఈ సమయంలో మాలల సంఘటిత శక్తిని చాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది మాలలు ప్రజాస్వామ్య వాదులని,అంబేద్కర్ వారసులని తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఎస్సీలను విడదీస్తూ అనేక రకాలుగా అనుచిత ధోరణిని అవలంబిస్తున్నారని మాలలు అందరిని ఏకతాటిపై తీసుకొచ్చి మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని కోల్పోతున్న అవకాశాలతో పాటు అనేక అంశాలకు సంబంధించి సంఘటితం చేసి పోరాటాల కోసం సిద్ధం చేయాల్సిన పరిస్థితులు ఆసన్నమైనట్లు చెబుతూ అందులో భాగంగా 23 - 3 - 2025 ఆదివారం తిరుపతి పట్టణంలోని నెహ్రూ మున్సిపల్ స్కూల్ గ్రౌండ్ నందు జరుగు మాలల సింహగర్జన సభకు రాయలసీమలోని మాలలు ప్రజాస్వామ్యవాదులు లక్షలాదిగా పాల్గొని సింహగర్జనను విజయవంతం చేసి పాలకులకు ఒక హెచ్చరిక పంపాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో జె.ఎ.సి. ప్రధాన కార్యదర్శి పూతలపట్టు ప్రభాకర్, చీప్ కోఆర్డినేటర్ మల్లారపు మధు, ఉపాధ్యక్షులు గుండ్లూరు ధన శేఖర్, ప్రచార కార్యదర్శి సి. చంద్రయ్య, వైద్యఆరోగ్యశాఖ జిల్లా అధ్యక్షులు అరపెంట లక్ష్మీనారాయణ,మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మలధరణ్ కుమార్,అధికార ప్రతినిధి హరి,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చింతపర్తి శివయ్య, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరినడు గుసుభాష్,బద్దెభానుప్రకాష్,గుండామనోహర్,మల్లెల మోహన్, యమలాచంద్రయ్య,ఉమ్మడిజిల్లాలఉపాధ్యక్షులువితలం వెంకటస్వామి, శివారపుసుధాకర్,ధనయ్య, రమేష్, శ్రీనివాసులు, తపాయీ వెంకటేష్, దుబ్బాశ్రీకాంత్,మహిళానాయకురాల్లు గుండ్లూరు రాజేశ్వరి,నాగేశ్వరి, మాలమహానాడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మామిడి తోటకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** మండలంలోని రాయవరం రెవిన్యూ గ్రామపంచాయతీ రెడ్డివారి పల్లి సమీపంలోని సర్వే నెంబరు 1152, 1153 లో గల మామిడి తోటకు నిప్పంటించినట్లు రైతులు నారాయణరెడ్డి జనార్దన్ రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 7 ఎకరాల్లో ఉన్న మామిడి తోటకు నిప్పటించడంతో 80 కి పైగా మామిడి చెట్లు నిప్పుకు దహనమైనట్లు తెలియజేశారు. పూత దశలో ఉన్న మామిడి తోట కాలిపోవడంతో రైతులుఆవేదనవ్యక్తం చేస్తున్నారు ఈ మేరకు కాలిపోయిన మామిడి తోటను మాచి రెడ్డి గారిపల్లిగ్రామపంచాయతీకిచెందిన ఎంపీహెచ్ఈఓరెడ్డినాయక్శుక్రవారంపరిశీ లించారు.జరిగిననష్టాన్నిప్రభుత్వం దృష్టికి తీసుకెళామనితెలిపారు.ప్రభుత్వం నష్టపరి హారం అందించి ఆదుకోవాలని రైతులు కోరారు.

# రాయచోటి వీరభద్ర స్వామి ఊరేగింపుపై దాడిని ఖండిస్తున్నాం: వీహెచ్పీ



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఇటీవల వీరభద్ర స్వామి ఊరేగింపు పై ఒక వర్గానికి చెందిన అల్లరి మూకలు దాడి చేయడంపై ఖండిస్తున్నామని రాజంపేట సరస్వతి విద్యా మందిరంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా విశ్వహిందూ పరిషత్ వారు ఖండించారు అయితే అధికారులు దాడి చేసిన వర్గానికి కొమ్ముకాస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయని అన్నారు పైగా వీరభద్ర స్వామి భక్తులపైనే కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని విమర్శించారు ఇది పద్ధతి కాదని రాజకీయ నాయకుల ప్రోత్బలంతో ఒక వర్గాన్ని సంతోష పెట్టడానికి ఇలా చేయడం తప్పని అన్నారు ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరతామని తెలిపారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని అన్నారు ధర్నాలు ఆమరణ నిరాహార దీక్షలు కూడా చేయడానికి వెనకాడబోమని తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పోకల ప్రభాకర్, బి శ్రీనివాసులు నాయుడు విశ్వహిందూ పరిషత్ అన్నమయ్య విభాగ కార్యదర్శి, ఎం పెంచల్ రెడ్డి, విహెచ్ పి రాష్ట్ర ప్రచార ప్రసార విభాగ కో కన్వీనర్, వై ఎన్ జయసింహ ప్రసాద్,రెడ్డి రాజు,తుంగ వెంకట రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

- మదనపల్లె టూటౌన్ ఎస్.ఐ గాయత్రి సూచన - విశ్వం కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా సాధికారత,మహిళా భద్రత,సమాజంలో మహిళల పాత్రపై అవగాహన పెంచే ఉద్దేశంతో అత్యంత ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శుక్రవారం నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లె టూటౌన్ ఎస్.ఐ.గాయత్రి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా హక్కులు, రక్షణ సమానత్వం గురించి విలువైన సందేశాన్ని విద్యార్థులకు వివరించారు.అదేవిధంగా విపత్కర పరిస్థితిలో మహిళలు, యువతులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మహిళా సాధికారత ఎంతో ముఖ్యమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ గాయత్రి మరియు మహిళా అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకేపాటిని విమర్శ చేసే స్థాయి నీది కాదు

తెదేపా నేత మేడా విజయ్‌ను విమర్శించిన వైసీపీ నాయకులు

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని విమర్శ చేసే స్థాయి తెదేపా నేత మేడా విజయ్ శేఖర్ రెడ్డి కి లేదని అన్నమయ్య జిల్లా రైతు విభాగం వై కా పా అధ్యక్షులు ఆరం రెడ్డి,సుండుపల్లి కన్వీనర్ రామస్వామి రెడ్డి అన్నారు.ఇటీవల కాలంలో రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డి,పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి,జగన్ మోహన్ రెడ్డిల గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వస్తున్న మేడా బాబు తన గతం ఏంటో చూసుకోవాలని వారు విమర్శించారు. సుండుపల్లిని పూర్తిగా సర్వనాశనం చేసి,అనేక అక్రమాలు చేసిన మేడా విజయ్ నేడు మాట్లాడటం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉంది అని వారు అన్నారు.ఇంకోసారి ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు అన్నారు. ఇకనైనా మంచి రాజకీయం చెయ్యాలని ఇంతటి కూటమి సునామి లో సైతం రాజంపేటలోగెలిచిన చరిత్ర ఉన్న అమర్నాథ్ రెడ్డి ని మిథున్ రెడ్డి ని విమర్శలు చెయ్యడం మానుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రెడ్డి భాస్కర్. జేసీఎస్ కన్వీనర్ రహిమాన్ ఖాన్,కో ఆప్షన్ ఖలీం బాషా, మైనార్టీ వైఎస్ఆర్సిపి మండల యువ నాయకుడు మజహార్ ,ఎంపిటిసి నాగేశ్వరావు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# 3,4,5, తరగతుల విలీనాన్ని ఆపాలి



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలం ఒంటిమిట్ట పంచాయతీ పెద్దకొత్తపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగతుల విలీనాన్ని నిలుపుదల చేయాలని శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు అధికారులను కోరడంజరిగింది.సందర్భంగాచిన్న తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు మాట్లాడుతూ 3,4,5,తరగతుల విలీనం చేసినట్లయితే విద్యార్థులు కొద్దిగా ఇబ్బందులకు గురవుతారన్నారు. చిన్న పిల్లలను చదువు కోసం దూరంగా రహదా రులలో పంపాలంటే వాహనాల రాక పోకలు ఎక్కువగా ఉండడం చేత ప్రమాదాల సంభవించే అవకాశం ఉందని ఆందోళనగా ఉందని వారంటున్నారు. తమ పిల్లలను దూ రంగా పంపించలేక చదువు మాన్పించే అవకాశం కూడా లేకపోలే దన్నారు. కావున చిన్న తరగతులను విలీనం చేయకుండా అధికారులు చర్యలు తీసుకున్నట్లయితేతమకుఎటువంటి ఆందోళన ఉండదని పై అధికారులకు తెలియజేయాలంటూ పాఠశాల ఉపాధ్యా యులను కోరడం జరిగింది. తల్లిదండ్రులు గ్రామస్తులు పాఠశాల కార్యవర్గ సభ్యులు కలిసి మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రాన్ని అందిస్తున్నట్లు ఈ సంద ర్భంగా వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమ ంలో పాఠశాల కమిటీ చైర్మన్మద్దిరాల. రమాదేవి, కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయుడురాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయుడుహరినాద్‌రెడ్డి,గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# చోరీకి గురైన ద్విచక్ర వాహనం : పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సిద్దోటం బ్రాహ్మణ వీధిలో నివాసం ఉన్న,జి వెంకట సుబ్బయ్య ద్విచక్ర వాహనం చోరీకి గురి అయింది బాధితుడు జి వెంకటసుబ్బయ్య చెప్పిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి నందిమండలం ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తు న్నానని గురువారం ఉదయం భాకరాపేట గ్రామంలో షాప్ వద్ద ద్విచక్ర వాహనం పెట్టి డ్యూటీకి వెళ్లాలని సాయంత్రం 5 గంటలకు వచ్చేసరికి ద్విచక్ర వాహనం కనపడలేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశా అని అన్నారు స్థానిక ఏఎస్ఐ సుబ్బరామచంద్ర వివరణ కోరగా చోరీకి గురైన ద్విచక్ర వాహనం పై విచారిస్తున్నామని ఆ ప్రాం తాల్లో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలిస్తామని తెలియజేశారు

# పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి

- జిల్లాలో 33 యూనిట్లకు రూ.2.93కోట్లు మేర రాయితీలు మంజూరు

- పీఎం విశ్వకర్మ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని.. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఆర్థిక ప్రగతికి పరిశ్రమలు దోహదం చేస్తాయి. పరిశ్రమల వల్ల వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభించి జిల్లా ఆర్థిక ప్రగతి కూడా మెరుగుపడుతుందన్నారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ఆ దిశగా జిల్లా అధికారులు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలని తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ వర్గాలలో ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా పరిశ్రమల శాఖ అధికారులు, బ్యాంకు అధికారులు దృష్టి సారించాలన్నారు. యువతకు ఉపాధినిచ్చే నైపుణ్య అభివృద్ధి కల్పనలో సంబందిత అంశాల్లో శిక్షణ అందించి యువ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారిని ప్రోత్సహించాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలన్నారు. అనంతరం జిల్లాలో పరిశ్రమల ప్రగతిపై సమావేశంలో చర్చించారు. ఇందులో సింగిల్ డెస్క్ పోర్టల్ క్రింద వివిధ కేటగిరీలకు సంబంధించి జిల్లాలో మొత్తం 447 దరఖాస్తులు అందగా ఇప్పటివరకు 436 దరఖాస్తులకు ఆమోదం ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన వాటికి కూడా అర్హతలను పరిశీలించి త్వరితగతిన ఆయా శాఖలు అనుమతులు జారీ చేయాలని కలెక్టరు సూచించారు. ఈ ఏడాది ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహక రాయితీ కోసం దరఖాస్తు చేసుకున్న ఎంఎస్ఎంఈలకు అర్హతల మేరకు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. ఈ మేరకు జిల్లాలో 33 యూనిట్లకు రూ.2.93కోట్లు మేర రాయితీలు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి ప్రోత్సాహక రాయితీ క్రింద జిల్లాలో మొత్తం 22 యూనిట్లకు రూ.2,72,96,776లు, పావలా వడ్డీ రాయితీ క్రింద 4 యూనిట్లకు రూ. 4,96,592 లు, విద్యుత్ రాయితీ కింద 7 యూనిట్లకు రూ.15,83,583లు మంజూరుకు కమిటీ ద్వారా ఆమోదం తెలియజేశారు. పీఎంఈజిపి పథకం కింద 2024-25లో ఇప్పటివరకు 518 యూనిట్లకు బ్యాంకుల ద్వారా రూ.10.35 కోట్లు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఇంకను బ్యాంకుల వద్ద ఆర్థిక సాయం కోసం ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఎల్డీఎంను ఆదేశించారు. అనంతరం జిల్లాలో సూక్ష్మ, చిన్న తరహా క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమాలు, ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చిన ఔత్సాహిక పరిశ్రమలకు భూమి కేటాయింపు, సేల్ డీడ్ల అనుమతులు గురించి సంబంధిత అంశాలపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో నడుస్తున్న పరిశ్రమలకు సంబంధించి అవసరమైన ముడి సరుకు, తదితర అవసరాల కోసం ప్రతిపాదనలు పంపాలని కూడా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు జీ.కృష్ణారావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.ఆంజనేయులు, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, విద్యుత్ శాఖ డీఈ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి అనిల్ కుమార్, డిక్కీ, టిక్కి జిల్లా ప్రతినిధులు శివశంకర్, రామ్మూర్తి నాయక్, సిక్కి అసోసియేషన్ అధ్యక్షులు, ఏపీఐఐసి జోనల్ మేనేజర్, ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, కమర్షియల్ ట్యాక్స్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా భూములో రోడ్డు పెంచడానికి ఒప్పుకోము



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎర్రి పాపయ్య గారి పల్లి హరిజన వాడకు చెందిన సర్వేనెంబర్ 10:54లో ఉన్న భూమి నాది అని పాలకొండయ్య రెవెన్యూ అధికారుల కు తెలిపారు. నా భూమి మీదగా కాసులగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఇవ్వడం జరిగింది. ఎన్నో సంవత్సరాలగా మేము ఇక్కడ నివాసముంటున్నామని ఈ మధ్యకాలంలో వచ్చిన కొంతమంది ఇక్కడ ఫాట్లు వేసి , మరి కొంతమంది ప్రైవేటు పాఠశాల నిర్మించి వారి అభివృద్ధి కోసం మా స్థలంలో రోడ్డుని పెంచాలని మండల తాసిల్దార్ అర్జీ ఇవ్వడం జరిగిందనీ అన్నారు . వారు నిర్మించిన స్థలాలు డీకేటీలు అని నాది కొన్ని ఏళ్ల ముందు నుంచి పట్టా భూమి అని, నా భూమిలో నరసింహస్వామి ఆలయానికి వెళ్లేందుకు 10 అడుగుల మేర రోడ్డుకు దారి వదలడం జరిగిందని అది కాదని 30 అడుగుల పై రోడ్డు కావాలని వారు ఆర్జీలు ఇవ్వడం హాస్యాస్పదం అన్నారు. నేను సబ్ కలెక్టర్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ నా భూమి లో అక్రమ రోడ్డు నిర్మాణంచేయడం తగదని ఇచ్చినందున శుక్రవారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, సచివాలయ సర్వేయర్ వచ్చి పరిశీలించడం జరిగింది. నాది పట్టా భూమిని వారు ఏకీభవించి ఉన్న స్థలంలో నే రోడ్డు సరిపోతుందని దీనిని పెంచడం కష్టమని వారు నిర్ధారించడం జరిగింది. డే కాకుండా సర్వేనెంబర్ 10 13లో43సెంట్లుభూమిమనిషికి ఐదు సెంట్లు లెక్కన 20 సంవత్సరాల ముందు ప్రభుత్వం దళితులకు కేటాయించిందని వాటిలో వారు ఇల్లు నిర్మించుకొని కూడా ఉన్నారని అన్నీ తెలిసిన ఆధిపత్యం పాకులాడడం సభము కాదని ఆయన అన్నారు. ఏదైనా నిర్మాణాలు చేపట్టేటప్పుడు దానికి రోడ్డు మార్గం ఉందా లేదా అని చూసుకొని నిర్మించాలి కానీ మా పట్టా స్థలంలోని రోడ్డును వెడల్పు చేయమని అధికారులు కోరడం ఎంతవరకు సబబు అని పాలకొండయ్య అన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ నీ వివరణ కోరగా: సర్వేనెంబర్ 10 54 పాలకొండయ్య పట్టా భూమి అనిఅందులోపదిఅడుగులురోడ్డుకివదిలి ఉన్నాడని మండల సర్వేయర్ తో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. ఇక్కడ రోడ్డు పెంచాలంటే పాలకొండయ్య ఒప్పుకుంటేనే రోడ్డు వెడల్పు చేయడం జరుగుతుందని లేనిపక్షంలోఅతను వచ్చిన ఆ రోడ్డు మార్గం గుండానే ఆలయానికి వెళ్లే దారిని యధావిధిగా ఉంచడం జరుగుతుందని ఆమె తెలిపారు. రెవెన్యూఇన్స్పెక్టర్ జ్యోతి, మండల సర్వేయర్ ప్రభాకర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్సురేష్,సచివాలయసర్వేయర్ శివ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ బాబులను కలిసిన శంకర యాదవ్





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటీశాఖ మంత్రి లోకేష్ బాబు లను తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు జి.శంకర్ యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రస్తుతం అమరావతిలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి.సమావేశాలు విరామ సమయంలో ఆయనవారినికలుసుకున్నారు.ఈసంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ మాట్లా డుతూ ముఖ్యమంత్రి,ఐటీ మంత్రి తనను ఎంతో ఆప్యాయంగా పలకరించార న్నారు. కూటమి ప్రభుత్వంఅమలుచేస్తున్నసంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లా లని,నియోజకవర్గంలోని నాయకులు, కార్య కర్తలతో మమేకంకావాలని సూచించారన్నారు.నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టంగా తయారు చేయాలనితెలిపార న్నా రు. సీఎం చంద్రబాబు, ఐటీమంత్రినారా లోకేష్,ఉపముఖ్యమంత్రిపవన్కళ్యాణ్ నేతృ త్వంలోరాష్ట్రం అభివృద్ధిపథంలోపయనిస్తోందని కొనియాడారు.కాగామాజీఎమ్మెల్యేజి.శంకర్ ముఖ్యమంత్రిచంద్రబాబు,మంత్రి లోకేష్ బాబులను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# మెగా డిఎస్సికి ఆన్ లైన్లో ఉచిత శిక్షణ

- జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సురేష్


**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మెగా డిఎస్సి కి సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఆన్లైన్లో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా డీఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుంద న్నారు. మెగా డిఎస్సి కి ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ పొందేందుకు బీసీ, ఈబీసీ కేటగిరీలకు చెందిన అర్హులైన అభ్యర్థులు ఈ నెల 10 నుండి దరఖాస్తు చేసుకోవాల న్నారు. టెట్ అర్హత సాధించిన అభ్యర్థులు సొంత జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు అర్హులైన వారు రాయచోటి లోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం (గిరిజన బాలుర పాఠశాల వెనుక, రాజంపేట రోడ్డు) నందు దరఖాస్తులు పొంది అక్కడే సమర్పించాల న్నారు. ఉచిత ఆన్లైన్ కోచింగ్ ప్రారంభ తేదీ తదితర వివరాలు త్వరలో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ అధికారులు తెలియజేస్తారన్నారు. మరిన్ని వివరాలకు రాయచోటిలోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం (గిరిజన బాలుర పాఠశాల వెనుక, రాజంపేట రోడ్డు) నందు సంప్రదించాలని తెలిపారు.

# విద్యుత్ ఘాతంతో యువకుడికి తీవ్ర గాయాలు



**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** విద్యుత్ ఘాతంతో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన పట్టణంలో జరిగింది.బి.కొత్తకోట పోలీసుల కథనం మేరకు వివరాలు.పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన రవి కుమారుడు శ్రీకాంత్ (24) శుక్రవారం శంకరాపురంలో కొత్తిమీర కోయడానికి సహచరులతో వెళ్ళాడు.కొత్తిమీర కోసి మూటలు కట్టేందుకు పక్కనే ఉన్న కానుగ చెట్టెక్కి ఆకు కోస్తుండగా.. విద్యుత్తు లైను చేతికి తగిలి విద్యుత్ ఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు.క్షతగాత్రుడిని 108వాహనంలో మదనపల్లెకు తరలించి,చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.

# గాయపడిన వ్యక్తులను పరామర్శ



**రామాపురం మేజర్ న్యూస్:** మండలం శుద్ధ మల్ల పంచాయతీ ఓబుల్ రెడ్డి గారి పల్లి చెందిన శ్రీనివాసులు ,సుబ్బరాయుడులు రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో శుక్రవారం వారి ఇంటికి వెళ్లి మండిపల్లిలక్ష్మిప్రసాద్రెడ్డిపరా మర్శించారు. ప్రమాదని కీ గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే కోలుకోవాలని ఆకాశించారు.

# సమాజంలో మహిళల పాత్ర కీలకం

రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు - విజేతలగా నిలిచిన బాలికలకు బహుమతులు ప్రధానం



**రాజంపేట,మేజర్ న్యూస్ :** సమాజంలో మహిళల పాత్ర కీలకమని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.పరిమళ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బాల, బాలికలకు "కుటుంబం, సమాజం, దేశాభివృద్ధిలో మహిళల పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పరిమళ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. విద్యా రంగంలోనూ ప్రతి ఏడాది బాలికలే ఉత్తీర్ణత శాతం ఎక్కువగా సాధిస్తున్నారని తెలిపారు. స్త్రీ ఒక తల్లిగా, భార్యగా, బిడ్డగా, చెల్లిగా, అక్కగా ఇలా అనేక రూపాలలో అనురాగము, ఆప్యాయతలను పంచుతుందని., ఆ భాగ్యం కేవలం స్త్రీలకు మాత్రమే దక్కిందని తెలిపారు. నాడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అంతరిక్ష యానం వరకు వారి ఖ్యాతిని ఇనుమడింపజేసుకున్నారని వివరించారు. అలాంటి నారీమణులనుస్ఫూర్తిగా తీసుకొని బాలికలు అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన 9వ తరగతి విద్యార్థిని సుమియ ప్రథమ బహుమతి, యాషిత ద్వితీయ బహుమతి, 8వ తరగతి విద్యార్థిని జానకి తృతీయ బహుమతి మరియు సన, సుస్మిత, సబిహ సుభా నా లు వరుసగా 4, 5, 6 స్థానాలలో బహుమ తులు అందుకున్నారు. రాజంపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధులు విద్యార్థినీలకు బహుమతులుగా స్కూల్ బ్యాగ్ లు, నోటు పుస్తకాలు, అట్టలు, పెన్ను లు అందజేశారు. అలాగే వ్యాసరచన పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికిపెన్నులుఅందజేసి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బచోటి భాస్కర్, ఉపాధ్యక్షులు సాంబశివ నాయుడు, ఓబులేసు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, కళ్యాణ్, నరసింహ, రాయులు, శ్రీహరి, వెంకట సుబ్బయ్య, దుర్గయ్య, పాఠశాలవైస్ ప్రిన్సిపల్ ఓబులేషు, ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచినీటి సౌకర్యానికి ప్రాధాన్యతిస్తున్న సర్పంచ్



**కలికిరి మేజర్న్యూస్ :** స్థానిక మండలంలోని మర్రికుంటపల్లి గ్రామ సర్పంచ్,గ్రామంలో మంచినీటి సౌకర్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లిలో మంచినీటి కోసం కొత్త బోర్ మోటార్ వేసి మంచినీటి సౌకర్యాన్ని గ్రామ ప్రజలకు కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి పల్లి నందు కూడా వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సౌకర్యాలు, ట్యాంకర్ ద్వారా మంచినీటి సరఫరా చేయడం, పరిశుభ్రతకు పెద్దపీటవేసి, విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేయించి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్డి రామ్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఓట్లు వేసినందుకు సర్పంచ్ యొక్క బాధ్యతలు విధులు నిర్వహించి ప్రజల సౌకర్యాలు తీర్చడమే ధ్యేయంగా గ్రామ అభివృద్ధి దిశగా పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశానుసారంగా , మండల అభివృద్ధి అధికారి భానుమూర్తి రావు అధ్యక్షతన అభివృద్ధి కార్యక్రమాలు మరియు మంచినీళ్లు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఏ ఈ వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అభివృద్ధిలో మహిళా శక్తిదే అగ్ర పీఠం

ఇండియన్ బ్యాంక్ మేనేజర్ హరినాథ్ గుప్తా



**తంబళ్లపల్లె మార్చి 7 మేజర్ న్యూస్ :** భవిష్యత్తులో ప్రతి కుటుంబ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో మహిళా శక్తి దే అగ్ర పీఠం గా నిలవాలని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ హరినాథ్ గుప్త పిలుపునిచ్చారు. శుక్రవారం ఐకెపి కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ కేకును టిడిపి మహిళా నేత సిద్ధమ్మ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. మహిళలకు రంగవల్లుల పోటీలు, మ్యూజిక్ చైర్స్, పాటలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. అనంతం జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఏపీవో అంజనప్ప, మేనేజర్ గుప్తా, మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, ఎమ్మెస్ ప్రెసిడెంట్ రామ లక్ష్మమ్మలు నేటి సమాజంలో మహిళల పాత్ర కీలకమని మహిళల తమ హక్కులను పరిరక్షించుకుంటూ అన్ని రంగాలలో ముందుకు రావాలని సూచించారు. ప్రతి మహిళ ఆర్థిక స్వాలంబన సాధించి ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా నిలవాలని సూచించారు. అనంతరంసిసిఆదిలక్ష్మి ని ఘనంగా సత్కరించారు. పోటీలలో గెలుపొందిన మహిళలకు బ్యాంకు మేనేజర్, ఎంపీడీవో, ఏపీఎం, ఏపీవోలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు నాగేంద్ర నాయుడు, సీసీలు కత్తి నర్సింహులు ,ఆదిలక్ష్మి, రమణ, మండలం మండలంలోని సంఘమిత్రలు, వివో సభ్యులు, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం పరమ పవిత్రమైంది


- వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ వెల్లడి - మస్జిద్-ఎ-హజ్రత్ అబూ హనీఫా మసీదులో ప్రార్థనలు,ఇఫ్తారు విందు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పరమ పవిత్రమైన రంజాన్ మాసంలో ఇచ్చే ఇఫ్తారు విందు మత సామరస్యానికి, సహృద్భావానికి,సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం రామరావు కాలనీ మస్జిద్-ఎ-హజ్రత్ అబూ హనీఫా మసీదులో 3వ వార్డు ఇన్చార్జ్ నూర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తారు విందుకు ముఖ్య అతిథిగా నిస్సార్ అహమ్మద్ హాజరయ్యారు. ఉపవాస దీక్ష విరమించి ముందు నమాజ్ చేసిన అనంతరం ఇఫ్తారు విందు స్వీకరించారు. ఉపవాస దీక్ష విరమించే వారికి ఆహారం అందించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఎంతో నిష్ఠతో ఆచరించే రోజా (ఉపవాస దీక్ష) విరమించే సాయంకాల సమయాన ఇఫ్తార్ విందును ఇవ్వడం ఎంతో పుణ్యమన్నారు. దైవత్వాన్ని నింపుకునేందుకు అల్లాహ్కు ఇష్టమైన జీవన విధానాన్ని ముస్లింలు నెలరోజులు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించడం ఆనవాయితీ అన్నారు. ఈ సమయంలో ఉపవాస దీక్షలో వున్న వారికి ఇఫ్తారు విందు ఇవ్వడం ఎంతో భాధ్యతతో కూడినదని తెలిపారు. నీరు,ఆహారం విలువ తెలిపే ఉపవాస దీక్ష వహించడానికి కుల,మతం లేదన్నారు. నెలరోజులపాటు చేసే ఉపవాస దీక్ష



బిపి,షుగర్ ఇలాంటి వ్యాదులు సైతం కంట్రోల్ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు అన్నమయ్య జిల్లా మాజీ ఛైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా,పవన్ తేజ్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి, మెహమ్మద్ యూనిస్,యాసిన్,కిజర్,ఆరీఫ్ పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## అతికేరి కృష్ణ,మధుబాబులను సన్మానించిన శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** మార్చి14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజంపేట సమన్వయకర్త అతికేరి కృష్ణ మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఉపాధ్యక్షుడు మధుబాబులు మదనపల్లి పట్టణంలోఏర్పాటుచేసినసమావేశానికిహాజరయ్యారు. ఈ నేపథ్యంలో మదనపల్లి పట్టణానికి చెందిన జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆహ్వానం మేరకు గురువారం రాత్రి వారి నివాసానికి వెళ్లారు. ఇందులో భాగంగా శ్రీరామ రామాంజనేయులు వారిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజ నేయులు మాట్లాడుతూఅతికేరికృష్ణ,మధుబాబులుజనసేనపార్టీబలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా మార్చి 14వ తేదీన జరుగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేసేందుకు విస్తృతంగా పర్యటిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు శ్రీరామహరిహరన్,పట్టణఅధ్యక్షుడుజగదీష్నాయిని,లీలాకర్, సోమశేఖర్, కుమార్ రాయల్,సోను, హర్షనవాజ్, ఉమా,సత్య,దినకర్ పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**రామాపురం మేజర్న్యూస్ :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఐసిడిఎస్ సూ పర్వైజర్ పద్మావతమ్మ అన్నారు. లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోనిరామాపురంమండలంసెక్టర్లోనిసూర్యనారాయణపురం అంగన్వాడి కేంద్రం నందు శుక్రవారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగాఐసిడిఎస్సూపర్వైజర్పద్మావతమ్మ మాట్లాడుతూ మహిళలు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. అలాగే మహిళలహక్కులు. సాధికారిక. సమానత్వం. భ్రూనహత్యల పైఅవగాహన కల్పించారు. అలాగే మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ బేటి బచావో బేటి పడావో మంచి కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. బాల్య వివాహాల వలన కలుగు అనర్థాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వై జర్ హుస్సేన్ మ్మ సుజాత పద్మజ రాణి అంగన్వాడి వర్కర్లు ఆ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య సత్వరం పరిష్కారం

**రామపురం మేజర్న్యూస్ :** మండల కేంద్రంలోనీ రామపురంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తాగునీటి బోరు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కాలనీవాసులు నీటి సమస్య ఇబ్బంది పడుతున్నాడంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకోవడంతో వెంటనే మంత్రి ఆదేశాలతో బోరు ,మోటార్ ను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి, మహబూబ్ బాషా, చెన్న కృష్ణారెడ్డి ,అన్నయ్య ,కదిరెప్ప నాయుడు ,భవనం వెంకటరామిరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



తాగునీటి బోర్లును ప్రారంభిస్తున్న డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి